19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 11 జనవరి 2025 పేజీలు : 8

## ధర్మపురిలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 10 :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జిల్లా ఉన్న వివిధ పుణ్యక్షేత్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.జిల్లాలో ఉన్న వివిధ పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే దర్శనం చేసుకోవడం జరిగిందని, వివిధ పుణ్యక్షేత్రంలో ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండ చూసిన పోలీస్ అధికారులు , క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషిని ఎస్పీ అభినందించారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రశాంత వాతావరణంలో పండగలను నిర్వహించడానికి పోలీస్ శాఖ తరపున కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్ కుమార్, సతీష్, ఉమాసాగర్, శ్రీధర్ రెడ్డి ఉన్నారు

## ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీ

- ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల ప్రతినిధి, జనవరి 10 :** జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రధాన రహదారిపై తక్కలపల్లి అనంతారం మధ్య రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. మృతులు జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ కు చెందిన అరవింద్, బత్తుల సాయి అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు వంశీని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్య లో మృతి చెందాడు. వారం రోజుల క్రితం వంశీ గల్ఫ్ నుండి వచ్చి తిరుపతి వెళ్లి వచ్చాడు. బంధువులకు తిరుపతి ప్రసాదం ఇచ్చి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బైకులు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందగా వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది. ప్రమాద స్థలాన్ని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ లు పరిశీలించారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి లోని శ్రీక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో, శుక్ర వారం వైకుంఠ (ముక్కోటి ఏకాదశి) వేడుకలు కన్నుల పండువగా, పైభవోపేతంగా జరిగాయి. ఉదయాత్ పూర్వం వేద మంత్రోచ్చారణల మధ్య, అర్చకులు పవిత్ర జలాలను కొనితెచ్చి లక్ష్మీ సమేత శ్రీ యోగానంద,శ్రీ ఉగ్ర నారసింహ, శ్రీ వేంకటేశ్వర స్వాముల మూల విరాట్టులను సాంప్రదాయ విధి విధాన రీతిలో, మహాక్షీరా భిషేకాది ప్రత్యేక పర్వదిన పూజలు నిర్వహించారు. అనంతరం సర్వాంగ సుందరంగా అలంకృతులైన స్థానిక ఇలవేల్పులను దేవస్థాన ప్రాంగణంలో విద్యుద్దీపి కలలో, వివిధ పుష్ప మాలికలతో, శోభాయమానంగా తీర్చి దిద్దిన రంగవల్లులతో, ఆకర్షణీయంగా అలంకరించిన ప్రత్యేక వేదికపై అసీసుల గావించారు. ధనుర్మాస ప్రత్యేకతలో సప్త హారతులు, షోడశోపచార పూజలు, వేద, శాస్త్ర పురాణ, సంగీత, నృత్య, వాద్యాది అవధారయాలతో ఆర్చనలు, భక్తుల గోత్ర నామాదులతో పూజలు నిర్వహించగా, భక్తజనులు భక్తి శ్రద్ధలతో కన్నులారా గాంచి తరించారు. అనంతరం జయ జయ ధ్వనాల మధ్య ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సమక్షంలో, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య వైకుంఠ (ఉత్తర) ద్వారానికి పూజ చేసి, నారికేళములను సమర్పించి, వైకుంఠ ద్వారం తెరవగా, ద్వారం ద్వారా ప్రవేశించిన భక్తులు పరమానంద భరితులై తనివి తీరా దర్శనం చేసుకున్నారు.దేవస్థానం ఈ ఓ శ్రీనివాస్ పర్య వేక్షణలో, దేవస్థాన అర్చకుల బృందం ఆధ్వర్యంలో, సిబ్బంది సహకారంతో, బొజ్జా సంపత్ కుమార్, రాజ గోపాల్, పాలేపు ప్రవీణ్ శర్మ , క్షేత్ర పండితుల మార్గదర్శకత్వంలో ఘనంగా కార్య క్రమాలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, రామగుండం 2లో

## రాజకీయాల్లో రోల్ మాడల్‌గా ఉంటా

- ఉత్తర తెలంగాణను ఎడ్యూకేషన్ హాబ్‌గా తీర్చి దిద్దుతా
- గోపాల్ రావు పేట్ ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**చురకలు విలేకరి, రామడుగు, జనవరి 10 :** రానున్న రోజుల్లో ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు.. శుక్రవారం రామడుగు మండలం గోపాల్ రావు పేట్ లో పట్టబదులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు..ఆత్మీయ సమ్మేళనం కు విచ్చేసిన నరేందర్ రెడ్డికి 500 మంది స్థానిక యువత భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ షానగర్ నుండి పెగడపల్లి, బూరుగుపల్లి మీదుగా గోపాల్ రావు పేటకు చేరకుంది...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ఉపాధి లేక ఇతర దేశాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను .రాజకీయాల్లోకి వచ్చియువత కు రోల్ మాడల్ గా ఉంటానని వెల్లడించారు.. నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి వాటిని బలోపేతం చేస్తానని అన్నారు.. 2లో

## భక్తజన సంద్రంగా ధర్మపురి

- వైభవంగా ముక్కోటి ఏకాదశి
- ప్రభుత్వ విప్, ఎంపీ, కలెక్టర్ ప్రత్యేక పూజలు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 10 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వేకువజామునుండే చేరుకున్న భక్తుల గోవింద నామ స్మరణలతో ధర్మపురి క్షేత్రం మార్మోగింది. శుక్రవారం ప్రాతః కాలములో లక్ష్మీసమేత యోగ, ఉగ్రనారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల మూల విరాట్లకు పండితులు మంత్రోచ్చరణల మధ్య మహాక్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రాతఃకాలం 4గంటల సమయంలో వైకంఠద్వారం ఎదురుగా ఏర్పాటు చేసిన పుష్పవేదిక పై ముష్వురు స్వాములను ఆసీనులను చేసి ప్రత్యేక పూజలు, సహస్రనామార్చనలు, నివేధనలు, సప్తహారతుల సమర్పణ, మంత్రపుష్పం అనంతరం వేదఘోష, మహదాశ్వీరచనాలు జరిపించగా ప్రాతః కాలం 5గంటలకు మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చరణల మధ్య దేవస్థానం ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి వైకుంఠ ద్వారం వద్ద పూజలు నిర్వహించి ద్వారాన్ని తెరిచి మొదట స్వామివారలను దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ద్వారం వద్దనే ఉన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ 2లో

# ఆలయాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**-ఉత్తరద్వారం ద్వారా దర్శనం చేసుకున్న భక్తులు**
**-ఆలయాలలో స్వామి వారి పల్లకి సేవలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపూర్, యామపూర్, పకిర్ కోండాపుర్, వేములకుర్తి, ఎర్దండి, కోమటీకోండాపుర్,వర్షకోండ,ఇబ్రహింపట్నం, డబ్బ గ్రామలలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘణంగ జరిగాయి. ఈసందర్భంగా గ్రామలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, గోపాలకృష్ణ స్వామి తదితర అలాయలలో అలయకమిటి లు స్వామి వారి ఉత్తరద్వారం దర్శనం ఎర్పాట్లు చేశారు. మహిళలు భక్తులు అదిక సంఖ్య లో పాల్గని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.అలయం లో స్వామి వారి పల్లకీ సేవ జరిగింది. అనతరం దనురుమాస ఉత్సవాలలో భాగంగా 26 వ పార్శం చెప్పి అర్చకులు నక్షత్ర హరతి, పంచ హరతి,కర్పూర హరతులు ఇచ్చి భక్తులకు తిర్దప్రసాధ వితరణ చేశారు. ఈకార్యక్రమంలో అలయకమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# "శనీశ్వర పూజతో అంతా శుభమే"

**-శివ కేశవులకు ప్రీతి పాత్రం శని త్రయోదశి**
**-శని త్రయోదశి సందర్భంగా**

**రామ కిష్టయ్య సంగనభట్ల...**

"నీలాంజన సమాభాసం !
రవిపుత్రం యమాగ్రజంబీ
ఛాయా మార్తాండ సంభూతం !
తం నమామి శనైశ్చరమ్" !

భారతీయుల జ్యోతిషశాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు, కేతువుల తో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్నగ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీ శ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనివారానికి అధిపతి శనేశ్వరుడు. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనయే క్రమతి , అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృద్రవాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి.సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికర మయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూపబోతున్నాడో అని నిరూపించ డానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది.దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమధర్మరాజుకు అన్న.



యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, జన్మరాశి నుండి లగ్నశని, మూడు, ఏడు, పదవ స్థానాలపై శనిదేవుని ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపుకుంటారు. వారంలో ఒకరోజు అంటే శనివారం నాడు శనీశ్వరుడు శని గ్రహాన్ని పాలిస్తుంటాడు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. అంతే కాకుండా ఈయన శని గ్రహానికి రాజు. శనీశ్వరు డిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు.కోవడా నికి శని దేవున్ని ప్రసన్నం చేసు కోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి.బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసిన ప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసు కోలేక, పార్వతీ దేవి తనకుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని పురాణాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాస మాడాడట ! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవ మానించి నందుకు ఫలితంగా విక్రమాది త్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టుకున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు.హనుమంతుడు శని దేవుడి లోని ఓంకారాన్ని నాశనం చేసినప్పుడు ఆయన శరీరంపై మచ్చలు గాయాలు అయినాయి. ఆ నొప్పి పోయి, సున్నితంగా తయారవ డానికి, హనుమంతుడు ఇచ్చిన నూనె సాయపడింది.శని దశ దుష్ప్రభావాలతో బాధపడేవారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. నువ్వుల నూనెతో శనికి అభిషేకం చేయడం, శని త్రయోదశి రోజున ఉపవాసం ఉండడం, రావిచెట్టుకి ప్రదక్షిణాలు చేసి ఆవనూనె తో దీపం పెట్టడం, నువ్వుల నూనెలో ముఖం చూసుకొని ఆ నూనెను దానం చేయడం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినప్పప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, నల్లని గొడుగు మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగి పోతాయి. తాంత్రిక విద్యల ప్రభావం నుంచి రక్షణ కోసం హెూమం లేదా యజ్ఞాన్ని జరిపించాలి.చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు.శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన,శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అలాగే శని నాలుగవ ఇంట, ఎనిమిదవ యింట సంచరిస్తున్న ప్పుడు కూడా చెడు ఫలితాలు ఇస్తాడు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపిం చినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయకారిగా ఉంటుంది. ఉదాహరణకు ఏ పని లేకుండా, ఖాళీగా తిరుగుతున్న వ్యక్తికి, ఉద్యోగం వస్తే, అది బద్ధకస్తుడు అయిన వ్యక్తికి మొదట కష్టంగా తోచినా, అది మంచి భవిష్య త్తును ఇస్తుంది. కాబట్టి ఆ తర్వాత ఆ కష్టం యొక్క విలువ తెలుస్తుంది. మనం పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగు తుంది.మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకం గా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.క్షీరసాగర మదనం జరిగి అమృతం ఉద్భవించిన తరువాత, హాలా హలాన్ని దిగమింగి తన కంఠంలో దాచుకొని లోకాలను కాపాడిన శివుడికి కృత్ఞతలు చెప్పడానికి దేవతలందరూ ఆయన వద్దకు వెళ్ళినది ఈ త్రయోదశి తిథి నాడే అని పురాణాల ద్వారా తెలుస్తుంది.శని త్రయోదశి ప్రదోష సమయాన శివుడికి అభిషేకం చేయడం చాల విశేషంగా లబిస్తుంది. ఈ సమయంలో శివుడికి చేసే పూజలు అత్యంత ఫలితాలనిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

## సాయి జీనియస్‌లో ముందస్తు సంక్రాతి వేడుకలు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జనవరి 10 :** కోరుట్ల పట్టణం లోని సాయి జీనియస్ హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయం లో సంక్రాతి ఒక ముఖ్యమైన పండుగ అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయం లో సంక్రాంతి పండగ జరుపుకుంటామని ఇళ్ల ముందు కల్లాపి జల్లి గొబ్బేమ్మ లతో వాకిళ్ళు అలంకరించి హరిదాసుల, గంగిరెద్దుల విన్యాసాలతో పండుగ వాతావరణం సంతరించుకొంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులు భోగి మంటలు వేసి రక రకాల ముగ్గులు వేసి పాఠశాల లో సంక్రాంతి శోభ ను నింపారు. విద్యార్థులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ చౌకి సుధ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముందస్తుగా సంక్రాంతి పండుగ వేడుకలు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జనవరి,10 :** కోరుట్ల పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ లో ముందస్తు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యాపకులు కమిటీ సభ్యులు భోగిమంటలు వేసి, పాలు పొంగించి సంక్రాంతి పండుగను ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులచే ఆటపాటలతో నృత్యం చేశారు.హై స్కూల్ విద్యార్థినులు ముగ్గులతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ముగ్గుల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం కూడా చేయడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తామని విద్యార్థులకు పండుగ యొక్క విశిష్టతను కుటుంబ సభ్యులతో మూడు రోజుల పాటు జరుపుకునే గొప్ప పండుగ అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాతాజీలు కమిటీ సభ్యులు ప్రధానాచార్యులు గొపు వెంకటేష్ పాల్గొనడం జరిగింది.


## మర్మతుల దృశ్య విద్యుత్ అంతరాయం

**-ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి, యామపుర్ గ్రామంలోని సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు శనివారం జరుతున్నందున ఫిడర్ పరిధిలో నీ గ్రామలలోని విధ్యుత్ వినియెగ దారులు సహకారించాలని ఎఇ సతిష్ శుక్రవారం పెర్కోన్నారు. ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు కరెంట్ నిలిపివేయడం జరుగుతుంది. కావున గల విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించాలని ఎఇ కోరారు.

# ఆలయాలలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**చురకలు విలేకరి. బీర్ పూర్ జనవరి 10 :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవ స్థానంలో. ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి ప్రాతఃకాల పూజ నిర్వహించిన ఆలయ అర్చకులు ఉత్సవ మూర్తులను పల్లకి సేవ లో ప్రతిష్ఠించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.తదుపరి రంగురంగుల పూలతో అలంకరించిన అంబారి సేవపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉత్తర ద్వారా దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించబడినది భక్తులు అధిక సంఖ్యలో దర్శించు కున్నారు. కార్యక్ర మంలో ఆలయ కార్యనిర్వహణా ధికారి ఆలయ అర్చకులు వోద్దిపర్తి సంతోష్ చార్యులు వోద్దిపర్తి చిన్న సంతోష్ చార్యులు వోద్దిపర్తి మధుకూమార్ చార్యులు హేమంత్ చార్యులు.ప్రజా ప్రతినిధులు. ముప్పాల రాంచంద్రరావు. గడ్డమీది రాంచద్రం. భైరవేణి సత్తన్న. ఎనమట్ల శ్రీను. బస్వరాజుల రాజు.శ్రీధర్. తిరుపతి వైకుంఠ ఏకాదశి నిర్వహణను శ్రీ కృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓగుల అజయ్ ఇంకా కొంత భక్తుల సౌకర్యాయంతో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలో వేలాది భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**-ఏఎంసి చైర్పర్సన్ గుండాటి గోపిక**

**-39 పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 10 :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం లోని 39 ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఆదేశాలమేరకు వంట పాత్రలను శుక్రవారం వెల్గటూర్ మండల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,ఆధ్వర్యం లో పంపిణీ చేశారు.ఈసందర్భం గా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అందుకే ముందు చూపుతో ఈ వంట పాత్రల పంపిణి కార్యక్రమం చేపట్టిందనారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలకాలం లో ఎన్న దూ వంట పాత్రలను పంపిణీ చేయలేదన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కొని వంటపాత్రలను పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మండల విద్యాధికారి భోనగిరి ప్రభాకర్, సూపరిండెంట్ సూర్యా రావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, చంద్రకళ,ఆదర్శ పాఠశా ల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, ప్రాథ మికపాఠశాలప్రధానోపాధ్యాయులు అనిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, ఎండపల్లి ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి , మాజీ ఎంపిటిసిరంగు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్ ,మాజీ ఉపసర్పంచ్ జి, సందీప్ రెడ్డి, సింగతి వెంకటస్వా మి, యూత్ కాంగ్రెస్అధ్యక్షులు పూదరి రమేష్ , బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయ గౌడ్ , లక్ష్మణ్, రాకేష్ పాల్గొన్నారు.

# స్వయంభు వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-స్వామి వారికి పంచామృత అభిషేకాలు**

**-భక్తులకు అన్నప్రసాధ వితరణ ,వైకుంఠ ద్వారా దర్శనం**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామంలో శుక్రవారం స్వయంభు వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం అడంబరంగా జరిగింది. ఈసందర్భంగా అర్చకులు రోట్టె కిషన్ శర్మ, పవన్ శర్మ ల అద్వర్యం లో వెంకటేశ్వర స్వామి అలయం వద్ద శాంతి యజ్ఞం, స్వామి వారికి పంచమృత అభిషేకాలు నిర్వహించారు. అనతరం ప్రత్యేక మండపంలో కళ్యణం నిర్వహించారు. స్వామి వారికి మెట్ పల్లి పటణ శ్రీసాయి శ్రీనివాస అసుపత్రి నిర్వహకులు అవుట్ల లక్ష్మణ్ – పద్మ దంపతులు పట్టు వస్రాలు సమర్పించారు. అనతరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా దర్శనం భక్తులు చేసుకున్నరు.అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాన గంగారెడ్డి, మాజీ సర్పంచ్ కల్లెడ లక్షణ గంగాధర్ ,మాజీ ఎంపీటీసీ బాసెట్టి సంధ్య గణేష్, ఆలయ కమిటీ సభ్యులు రామాంజనేయులు ,గాండ్ల రాజు ,కల్లెడ శ్రీనివాస్, దేశెట్టి రాజ, గంగారం, తెడ్డు రాజారెడ్డి,దాసరి గంగ నర్సయ్య, అవుట్ల లక్ష్మణ్, శంకర్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి. బీర్ పూర్ జనవరి 10 :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని గోదావరి లో నీరు లేదని పంట పొలాలకు చాలా ఇబ్బందికరంగా ఉందని చెరువులో కుంటల్లో నీరు పూర్తిగా ఎండిపోయిందని వారం రోజుల క్రితం బీర్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి సమస్యను వివరించగా తక్షణమే ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్తతో కలిసి రోళ్ళవాగు, కొల్వాయి లిఫ్ట్ ను సందర్శించి గోదావరి పరివాహక ప్రాంత రైతుల పరిస్థితిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వివరించి 1 టీఎంసీ నీటిని విడుదల చేయాలని విన్నవించుకునీ రైతుల సమస్యలు తీర్చుటకు నీటి విడుదలకు కృషి చేసినందుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బిర్పూర్ మండల రైతుల పక్షాన, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్,కమునూర్గ్రామ ప్రజలు, ధన్యవాదములు తెలియజేశారు.

## ముందస్తు మకర సంక్రాంతి వేడుకలు

**-పాఠశాలలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (10) :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పరిధిలోని మల్లాపూర్ ,ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండల లోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు మకర సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు విద్యార్థిని, విద్యార్థులకు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. హరిదాసులు గంగిరెద్దులు భోగి కనుమ ఏర్పాట్లను చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉత్సవాలను ఆడంబరంగా జరుపుకున్నరు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ హిందీ దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 :** పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలలో అంతర్జాతీయ హిందీ భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు అంశాలపై ఉపన్యాసం ఇచ్చారు.అలాగే పాటలు పాడుతూ నృత్యం చేస్తూ భాషా యెక్క ఉద్దేశ్యం పై అమూల్యమైన సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు.విద్యార్థులు. ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.హిందీ ఉపాధ్యాయులు,రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యాయిాలు శిరిమతి అన్నమ్మ స్వరుపాభాష యొక్క ఉపయోగం పై అమూల్యమైన సందేశం ఇచ్చారు.

## శ్రీ చైతన్యలో సంక్రాంతి ముందస్తు సంబరాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని శుక్రవారం ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం తో మకర సంక్రమణం ఏర్పడుతుం దని ఇదే రోజు మన తెలుగు రాష్ట్రలతో పాటు తమిళనాడు రాష్ట్రంలో సంక్రాంతి పండుగను అత్యంత భక్తి శ్రద్దలతో ప్రజలు జరుపుకుంటారన్నారు. దీనిలో భాగంగా విద్యా ర్థులు పాఠశాల లోభోగిమంటలువేసిఅందమైన ముగ్గులు వేసి పాఠశాలలో సంక్రాంతి శోభ ను నింపారు.విద్యార్థులు గాలిపటాలను ఎగురవేసి ముందస్తు వేడుకలు నిర్వహించారు.గాలిపటాలు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ ఎండి శహిదొద్దిన్, వైస్ ప్రిన్సిపల్ ఎ. జ్యోతి ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, కార్తీక, సమత,వి.శిరీష, నవ్య, మంజు భార్గవి,శ్రీ లేఖ,మమత,సాహితి,అనూష, మల్లేశ్వరి,శిరీష,స్వప్న,సువర్ణ, రజిత, వనజ, ఆండాళ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగ చేయడంతో మానసిక ఒత్తిడి తగ్గుతుంది



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 10 :** వీణవంక మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం డైరెక్టర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాలమేరకు విద్యార్థిని విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతత కొరకు కళాశాలలో మూడు రోజులపాటు ప్రతిరోజు ఒక గంట చొప్పున నిర్వహించారు. మొదటిరోజు ట్రైని ఎల్ శ్రీనివాస్ కోఆర్డినేటర్ రాజు అఖిల్ పాల్గొని విద్యార్థులకు ధ్యానం యోగ టైం మేనేజ్మెంట్ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం అనే అంశాలను కోఆర్డినేటర్ ట్రేట్కనర్ రాజు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా ధ్యానం లాంటి చేయడం వలన ఏకాగ్రత సిద్ధిస్తుందని ప్రిన్సిపల్ కె రాజిరెడ్డి తెలియజేశారు.ఇలాంటి మంచి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పరీక్షల యందు ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఎంతో దోహద పడుతుంది.ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథ పాలకులు యన్.రామ్ మోహన్, అధ్యాపకులు భాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ ,శోభన్ బాబు, కత్తెర శాల, జైపాల్ రెడ్డి, కల్పన, కరుణ, శైలజ, స్వప్న, సుమలత,బోధన్ ఇతర సిబ్బంది ఎండి జమీల్ రాజశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**-మండల కాంగ్రెస్ పార్టీ**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 10 :** రైతులను మోసం చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రస్తు త ప్రభుత్వం,ఎమ్మెల్యే అడ్లూరి రైతుల పక్షపాతని వెల్గటూర్ మండ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. శుక్రవారం వెల్గటూర్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఆధ్వర్యం లో సమీక్ష సమావేశం నిర్వహిం చిన సందర్భంగా మాట్లాడుతూ ఎస్సారెస్పీ నుండి జోన్1 , జోన్ 2 లుగా ప్రభుత్వం రైతులపంటలకు నీటిని విడుదల చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపక్షాన ఎప్పుడు పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ఎస్ ఆర్ ఎస్ పి నుండి నీళ్లను విడుదల చేస్తున్నప్పటికీ, ప్రతిపక్ష నాయకు లు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. రైతులనుమోసం చేయడంలో గత ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని, గతంలో రంగదాముని పల్లెకు నీళ్లు పోవాలంటే టాటా ఏసీలు మాట్లాడుకుని క్యాంప్ ఆఫీసుల చుట్టూ తిరిగిన పనులు జరుగలేదని, రంగాధముునిపల్లె కెనాల్ బైపాస్ కి 7 కోట్లు, 300 కోట్లతో రిజర్వాయర్ కట్టిస్తామని చెప్పి రెండిటికి కార్యరూపం తెలేని నాటి ప్రభుత్వం వలన 30 గ్రామాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తక్షణమే స్పందించి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగు నీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, గూడ రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి రంగుతిరుపతి, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గంద్ర శ్రీకాంత్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు పూదరి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, సింగటి వెంకటస్వామి , కుస లక్ష్మణ్ , నల్ల తిరుపతి, ఎనగందుల నరేష్ ,వెలగందుల సంతోష్,మేడి మల్లేశం, రాకేష్ , సాయి, రాజశేఖర్ , రఘువరన్, పోలు అనిల్, సంజీవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా



**-హైమస్ లైట్ ప్రారంభంలో**

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (10) :** నియెజికవర్గం లోని గ్రామల అభివృద్ధి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం ఇబ్రహింపట్నం మండలం లోని ఫకిర్ కోండాపుర్ గ్రామంలో ఎంపి కె ఆర్ సురేష్ రెడ్డి నిథులు రుపాయలు 2 లక్షల తో ఎర్పాటు చేసిన హైమస్ లైట్లను గ్రామస్తులతో కలిసి పారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి మరింత కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలోమాజీ సర్పంచ్ లు గుంటి దేవయ్య, గుంటీ లక్ష్మీ, భిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల ధశరథ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డి, వైవినర్సయ్య గోఫిడి లక్పతి రెడ్డి, సున్నం సత్యం, భోనగిరి భుమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడి ఔదార్యం




**-ఆట వస్తువులకు రూ.15వేల నగదు అందజేత**

**-జన్మదినం సందర్భంగా**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 10 :** ఓ ఉపాధ్యాయుడు జన్మదినం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆటవస్తులకు రూ.15వేల నగదు అందజేసి తన ఉదారతను చాటుకున్నాడు.ఎల్లారెడ్డిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ముత్యాల శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో ఎంఈఓ కృష్ణ హరి, ఎంపీడీవో సత్తయ్య డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, లయన్స్ క్లబ్ మెంబర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందులో చదువుతున్న విద్యార్థులకు ఆట వస్తువుల కొరకు రూ.15వేల నగదును ప్రధానోపాధ్యాయుడు మనోహరచారికి అందజేశారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ బాల్రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, షేక్ గౌస్, చెన్నిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శ్రీను, నంది కిషన్, లయన్స్ క్లబ్ సెక్రెటరీ నాయిని భాస్కర్ రెడ్డి ముత్యం రెడ్డి పాఠశాల ఉపాధ్యా యులు హన్మండ్లు స్వామి.శైలజ శంకర్ ప్రభాకర్ శ్రీనివాస్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు పర్యవేక్షణలో శుక్రవారం నారాయణస్వామి నగర్ లో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రైనేజీలో మురుగు తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వార్డులో పారిశుధ్యం, క్లోరినేషన్ పనులు చేపట్టారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసన్ పల్లి ఎల్లమ్మ, తొగరి తార, కుర్ర లక్ష్మి, రేవల్ల శ్రీనివాస్, అల్క జవాన్ కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 :** రామగుండం నియోజకవర్గం స్థానిక 7వ డివిజన్ పరిధిలో నివాసముండే పాంచాల నరేష్ అనే వ్యక్తి, గత నెల 8వ తారీఖున రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి, అత్యవసర పరిస్థితుల్లో మంచిర్యాల్ పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు, ఇటీవల జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో తన మిత్రుడు మరణించగా, నరేష్ మాత్రం తీవ్ర గాయాలతో బయటపడ్డాడు, వృత్తిరీత్యా డిటిపి ఆపరేటర్ గా పనిచేస్తూ తన తల్లిని పోషించుకుంటున్నాడు, ఆస్పత్రిలో చికిత్స కయ్యే ఖర్చును కూడా భరించుకోలేని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబ దయనీయ పరిస్థితిని చూసి వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ళహరీష్ రెడ్డి, తక్షణ వైద్య ఖర్చుల కోసం 10,000 రూపాయలను బాధిత కుటుంబానికి అందించాల్సిందిగా ఫౌండేషన్ సభ్యులను ఆదేశించారు, ఆయన ఆదేశానుసారం ఆసుపత్రి లో నరేష్ ని,అలాగే తన తల్లినీ కలిసి వారిని పరామర్శించి వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

**- ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన స్వామివారు**

**- మొక్కలు చెల్లించుకున్న భక్తులు**



**చురకలు విలేకరి,ముస్తాబాద్,జనవరి 10 :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ముస్తాబాద్ మండలంలో పలు గ్రామాలలోని ఆలయాల్లో భక్తులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకున్నారు. ముస్తాబాద్ మండలంలోని శివకేశవ ఆలయాలలో దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారథులతో వచ్చి స్వామివార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ కమిటీ చైర్మన్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు సిద్ధం కండి.. కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 10 :** కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశాలు కల్పిస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్ లో మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ మానకొండూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం అప్పటి అధికార పార్టీ ఆగడాలు, దాడులు, నిర్బంధాలను తట్టుకొని పని చేసిన నాయకులు, కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానన్నారు.గత ఎన్నికల్లో కష్టపడ్డోళ్లకు, నమ్ముకొని నమ్మకంగా ఉన్నోళ్ల వెన్నంటి ఉంటానన్నారు. అలాంటి వారికే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు కల్పిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొత్తగా పార్టీలో చేరిన వారు కూడా తన గెలుపు కోసం శ్రమించారన్నారు. పార్టీలో అందరూ సమావమేనని, కొత, పాత తారత మ్యాలకు తావులేదని ఆయన స్పష్టం చేశారు. అందరూ కలిసి మెలిసి పని చేసినప్పుడు పార్టీ మరింత పటిష్టమ వుతుందని ఆయన ఉద్బోదించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాది కాలంలోనే అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, ఆరు గ్యారెంటీల్లో అమలైన పథకాలను, సంక్రాంతి నుంచి అమలు కానున్న పథకాల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గాని, సంక్షేమ పథకాల గురించి కాని ప్రజలకు చెప్పుకోకపోవడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లో జరిగిన విధ్వంసాలతో పాటు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడు తున్న ప్రగతి పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీశ్రేణుల దేనని ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ ఉన్న పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రవీందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మామిడి అనిల్, బుడిగె కొండయ్య,పోలు రమేశ్, పోలు రాము,ఎస్.కొండల్‌రావు, నోము ల అనిల్, కొత్త తిరుపతిరెడ్డి, బండారి రమేశ్, రెడ్డిగాని రాజు, బుదారపు శ్రీనివాస్, చెన్నబోయిన రవి, కొత్త రాజిరెడ్డి, కాల్వ మల్లయ్య, టి.రమేశ్, అట్ల అనిల్ కుమార్, కర్ర మణికంఠ, గొట్టెముక్కుల సంపత్, ఎండీ హసన్, తాజుద్దీన్, ఆశిక్ పాషా పాల్గొన్నారు.

# గులాం అహ్మద్ హుస్సేన్ కుమారుడి వివాహ వేడుక

## -పెద్ద ఎత్తున హాజరైన ప్రముఖులు



**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి, 10 :** ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పెద్ద కుమారుడు ఇస్మాయిల్ హుస్సేన్ వివాహ వేడుక హైదరాబాద్ నగరంలో శంషాబాద్ మే ఫేర్ కన్వెన్షన్‌లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. జుమా శుక్రవారం నమాజ్ అనంతరం రాష్ట్ర శాసనసభ పక్కనే గల మస్జిదే భాగే ఆమ్ షాహి మస్జిద్ లో నిఖా కార్యక్రమం జరిగింది. మౌలాన హస్సాన్ ఫారూఖీ నిఖా ఖుత్బా చదవగా, ఖాజీ సయ్యద్ షాకిర్ అలీ నిఖా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో..వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు మసిఉల్లాహ్ ఖాన్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత ముఖీత్ చందా, బిస్మిల్లా ట్రావెల్స్ అధినేత హాబీబ్ ఖులి, ప్రముఖ న్యాయవాది కొండాడి సుధాకర్ రావు, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ మొయిజోద్దీన్ ఖాద్రీ యూసఫ్, ఫసియుద్దీన్ ఖాలేద్, షాకిర్ నప్హా, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రెటరీ అతీఫ్ ఆతిన, కార్పొరేటర్ షర్ఫుద్దీన్, గౌస్ మొహియుద్దీన్, గాలిబొద్దీన్, అలిమోద్దీన్ ఖుర్రం, ఫహీం అన్వర్, సయ్యద్ ఉమర్, ముఫ్తి హరూన్ రషీద్, ముఫ్తి నోమాన్ రషీద్, జలీల్ అహ్మద్, నోమాన్, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 :** ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల శీను బాబు అన్నారు. శుక్రవా రం తెల్లవారుజామున 5 గంటలకు రామగిరి మండలం లద్నాపూర్ గ్రామం లో స్వయంభు వెలిసిన శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి దుద్దిల్ల శ్రీను బాబు అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సెంటినరీ కాలనీ లో శ్రీ కోదండ రామాలయం,శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో సాయిబాబాను దుద్దిల్ల శ్రీను బాబు దర్శించుకున్నారు. ఆలయంలో ఉన్నటువంటి భక్తులను ఆప్యాయంగా పలకరించుకుంటు ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి మరియు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ మంథని నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, ఆరేలి కొమురయ్య గౌడ్, గంట వెంకట రమణారెడ్డి కాటం సత్యం, ముత్యాల శ్రీనివాస్ వనం రామచంద్రరావు ఉడుత శంకర్ యాదవ్ రామ్ నారాయణ బంకు మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100% ఇంటి పన్నుల

# వసూలుకు కృషి చేయాలి



## -జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (సుల్తానాబాద్) జనవరి 10 :** ఇంటి పన్ను 100% జనవరి 10 లోపు వసూలు చేసి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడ్ మండలాలకి సంబందించిన ఎం పి ఓ లు, పంచాయతీ కార్యదర్శులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఖాతా బ్యాలెన్స్ బదిలీ, గ్రామ వాటర్ స్టాండింగ్ కమిటీ ఖాతా బ్యాలెన్స్ ఎఫ్ టి ఓ వైజ్‌కి క్లియర్, 9:00 గంటల సమయానికి డి ఎస్ ఆర్ పూర్తి చేయాలని ఇంటి పన్ను వసూలు 100% జనవరి 20 లోపు, పూర్తి చేసి ఛార్జీల తనిఖీలు, నిర్వహించాలని సూచించారు. ప్రతి శనివారపు ప్లాస్టిక్ సేకరణ , కంపోస్ట్ తయారీ, రోజు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, నిత్యం పారిశుధ్య పనులు తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వేణుగోపాల్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎం పి ఓ సమ్మిరెడ్డి, షరీఫ్, మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు ప్రారంభం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 10 :** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి యువతకు ఎంతో దోహదపడతాయని నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ రావుల రమేష్ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో సంక్రాంతి పండుగ కానుకగా యువతకు క్రీడ పోటీలను నిర్వహించారు. క్రికెట్ , వాలి బాల్ టోర్నమెంట్ ను 5 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. యువత విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని, క్రీడలు పాల్గొంటూ జిల్లా స్థాయిలో నుస్తులాపూర్ గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విజేతలకు ట్రోఫీ తో పాటు బహుమతులను ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, చిన్న శ్రీనివాస్ రెడ్డి, నూనె సురేష్, జాడి కొండయ్య, గట్టయ్య, దొంత రమేష్, కనుకయ్య , రంజిత్, చింటూ, ఆజ్జు తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీ చైతన్య' కు న్యాక్ ఏ

## -కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 10 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య కళాశాల న్యాక్ ఏ గ్రేడ్ పొందినట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు.కళాశాల పర్ఫార్మెన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టీచింగ్ మెథడ్, అన్నిటినీ పరిధిలోని తీసుకొని గుర్తింపు ఇస్తున్నట్లు చెప్పారు.న్యాక్ కమిటీ ఇచ్చిన ఆధారంగా గ్రేడ్స్ ఇవ్వడం జరుతుందని తెలిపారు.హైదరాబాద్ లాంటి ఎన్నో కళాశాలల్లో ఉన్న వసతులను తమ కళాశాలలో కల్పించి, ఉత్తమ విద్యనందించడమే లక్ష్యంగా పెట్టుకొని అటానమస్ హోదా పొందేలా చూస్తున్నామని పేర్కొన్నారు.ఉత్తమ విద్యను అందించి, విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు.కళాశాలలో మంచి వసతులతో పాటు ఉన్నత విద్యనందించి, క్రీడా రంగాల్లో సైతం వారు రాణించేలా ఏర్పాట్లు చేశామన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం

## -ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకుంటే అంతా శుభం జరుగుతుంది అని భక్తుల్లో ప్రధాన విశ్వాసం నెలకొంది. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉత్తర వద్ద స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. పుష్య మాసము శుక్ర పక్షము సందర్భంగా నెల రోజులపాటు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలోని గోదావరి నది తీరంలో భక్తులు పుణ్య స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ కోదండ రామాలయం, శ్రీ బాల సరస్వతి, శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ హనుమాన్ దేవాలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పంటలకు నీరందించి రైతులను ఆదుకోవాలి

**-కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సస్యశ్యామలం**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 10 :** తెలంగాణ ప్రభుత్వం పంటలకు నీరందించి రైతులను ఆదుకోవాలని, మాజీ సీఎం కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సస్యశ్యామలమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ గోదావరి నదిలో నీళ్లు లేక రైతుల ఆందోళన చెందుతున్నారని, గతంలో గోదావరి నిండుకుండలా ఉండేదని, ప్రస్తుతం గోదావరిలో నీళ్లు లేక ఏడారిగా కన్పిస్తుందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో రైతులు సుమారు 50వేల ఎకరాలకు పైగా పంటలను సాగు చేస్తున్నారని, వారికి సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుండి గోదావరికి నీళ్లు విడుదల చేసి రైతుల పొలాలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్మపురి నియోజకవర్గ రైతుల సాగునీటి ఇబ్బందులపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడి రైతులకు సాగునీరందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, నాయకులు సౌళ్ల భీమన్న, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన గుల్లకోట క్రీడాకారులు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన ఎం. వంశీ, జి.విష్ణువర్ధన్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు జనవరి 10 నుండి 14 వరకు మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు సీనియర్ క్రీడాకారుడు జైనపురం సాయి కుమార్ తెలిపారు. ఉండర్ 17 రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఇటీవల ప్రతిభ కనబరచడం తో వీరిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.వీరి ఎంపిక పట్ల మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివా సరావు మాజీ సైనికులు ఎం ఏ ఆర్ ఎఫ్ ఫౌండర్ రమణారెడ్డి, ఓజ్జల మహేష్ , ఫిలిం డైరెక్టర్ సాన యాది రెడ్డి, ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ లక్ష్మీరాంనాయక్, సీనియర్ క్రీడాకారులు బాస మహేష్, మౌనిక, సన, అక్షయ,జీవన్, గాయిత్రి గ్రామస్తులు అభినందించారు.

## 8వ వార్డులో ముగ్గుల పోటీలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 10 :** జగిత్యాల పట్టణం 8వ వార్డులోని గోత్రాల కాలనీలో శుక్రవారం బిజెపి నాయకురాలు మామిడాల కవితరాజగోపాల్ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరెల్లి సంతోష్ స్వప్న, వీరబత్తిని కవోష్న సత్యం, దురిశెట్టి మమత, పుష్పారెడ్డి, సింగం పద్మ, భానుప్రియ, లావణ్య, రాజేష్, రమేష్, మల్లేష్, మహిళలు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 10 :** ధర్మపురి మండలంలోని గోవిందుపల్లె గ్రామ మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా పురంశెట్టి సుధాకర్, ప్రధానకార్యదర్శిగా పురంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా ఆరె లచ్చయ్య, కార్యవర్గసభ్యులుగా గుజ్జెటి రాజన్న, చంద్రయ్య, రాజేశం, గందగిరి చంద్రయ్య, సత్తన్న, దుబ్బయ్య, రాజయ్య, ఇందన్న, గౌరవ అధ్యక్షులుగా కాశెట్టి మల్లేశం. పురం శెట్టి రాజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 10 :** జగిత్యాల పట్టణంలోని 33/11 కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం పట్టణంలోని రాంబజార్, పురాణిపేట, ఎల్.రామ్ లాడ్జి ఏరియా, యావర్ రోడ్డు, అంగడి బజార్, కృష్ణానగర్, అర్వింద్ నగర్, మార్కండేయ ఆలయం ఏరియా, సాయిరాంనగర్, టాకా సంధి, కరీంనగర్ రోడ్డు, గోవిందుపల్లి, వెంకటాద్రినగర్, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు డిఈఈ రాజిరెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## గోదావరిలో నీటి విడుదలకు ఆదేశాలు



**-ఎస్సారెస్పీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 10 :** ధర్మపురి నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి ఇబ్బందులు కల్గకుండా గోదావరి నదిలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుండి 1 టిఎంసి నీటిని విడుదల చేయాలని శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డిలు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్యపడవద్దని, సదర్మట్ వద్ద గేట్ల నిర్మాణం కారణంగా గోదావరిలో నీటిమట్టం తగ్గి జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందడం లేదని, ఈ విషయాన్ని సీఎం రేవంత్రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో స్పందించిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గోదావరి నదిలో 1 టిఎంసి నీటిని విడుదల చేయాలని ఎస్సారెస్పీఅధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జువ్వాడి



**చురకలు విలేకరి, కోరుట్ల, జనవరి 10 :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగా ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావు దంపతులకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజాం, తిరుమల గంగాధర్, కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, పుప్పాల ఉమాదేవి, ప్రభాకర్, కొత్త సురేష్, వాసం అజయ్, మచ్చ కవిత, యేతిరాజం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 10 :** మెట్ పల్లి డివిజన్ ఎరుకల హక్కుల పోరాట సమితి కమిటి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షునిగా అంగడి ధనుంజయ్, ముఖ్య సలహాదారులుగా అంగడి పురుషోత్తం, గౌరవ అధ్యక్షునిగా అంగడి పెద్దపోశయ్య, ఉపాధ్యక్షులుగా లోకిని కిష్టయ్య, అంగడి జంపయ్య, లోకిని మహేష్, ప్రధాన కార్యదర్శిగా కండ్లి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి లోకిని రవీందర్, కోశాధికారి పాలకుర్తి లింగయ్య, ప్రచార కార్యదర్శిగా లోకిని సునిత్, కమిటి సభ్యులుగా దశరథం, ప్రసాద్, గంగారాం, కుమార్, రవీందర్, గంగపోచయ్య, భూమయ్యలు ఎన్నికయ్యారు. ఎన్నికల కమిటి సభ్యులుగా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మానపాటి రవి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిజిలి శ్రీనివాస్ లు వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబిటస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 10 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబిటస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు అర్బన్ మండల విద్యాధికారి భీమయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల గుర్తింపు పేరు అంబిటన్ కు బదులుగా ఇంటర్నేషనల్ పేరుతో నడుపుతూ పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, సమాజాన్ని మోసం చేస్తూ, కనీస వసతులు, ఫీజు బోర్డు, ఫైర్ సెఫ్టీ లేకుండానే పాఠశాలను నడుపుతున్నారని, అధికారులు స్పందించి అంబిటస్ స్కూల్ గుర్తింపు రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్రమ్ మాలిక్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఏనాడు రైతులను పట్టించుకోలేదు

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 10 :** పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఏనాడు పట్టించుకోలేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్ అన్నారు. శుక్రవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలలో రైతులను మోసం చేసిన మీరు రైతుల గురించి మాట్లాడితే ఎలా ప్రశ్నించారు.మీ ప్రభుత్వం మిలర్లతో కుమ్మక్కై వడ్లకొనుగోలు కేంద్రాలలో



వడ్లు కటింగ్ చేసి దోచుకున్నది మీ పాలకులు మీరు పాలకులు కదా అన్నారు.రోళ్లవాగు ప్రాజెక్టు మీరు పూర్తి చేసివుంటే రైతులకు సాగునీరు కష్టాలు వచ్చి ఉండేదా అని పేర్కొన్నారు. రైతుల పక్షపాతి మా నాయకుడు కాబట్టే 3సార్లు తాగునీటి పారుదల శాఖ మంత్రి కలిసి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. రైతులకు నీరు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి అధికారులకు నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి, విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నరసింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**-12 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 10 :** మెట్ పల్లి సర్కిల్ పరిధిలో పేకాట ఆడినవారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.శు క్రవారం మండలంలోని కోనరావుపేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో గత కొన్ని రోజుల నుండి కథలాపూర్ మండలానికి చెందిన కిషోర్,శ్రీనివాస్



అను ఇద్దరు వ్యక్తులు ఇతర ప్రాంతాల నుండి పేకాట ఆడేవారిని పిలిపించుకుంటూ వారి వద్ద డబ్బులు తీసుకొని పేకాట ఆడిపిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై కిరణ్ కుమార్, సిబ్బందితో రెండు బృందాలుగా ఏర్పడి పేకాట ఆడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.ఇతర ప్రాంతాల 12మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని పేకాట ఆడుతున్న స్థలంలో సుమారు రూ.65,500 అలాగే 9 బైకులను మరియు 11 మొబైల్ ఫోన్లను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద స్వాధీన పరుచుకున్న డబ్బులను బైకులను మొబైల్ ఫోన్లను కోర్టులో డిపాజిట్ చేసి వారిపై తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు.సర్కిల్ పరిధిలో ఎలాంటి ప్రాంతాల్లో పేకాట ఆడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గుల్లకోటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**చురకలు విలేకరి, ఎండపల్లి, జనవరి 10 :** ఎండపల్లి మండలం గుళ్లకోట గ్రామంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కామనపూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండపల్లి తహసీల్దార్ రమాకాంత్ మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామంలో ఎవరు అంధత్వంతో బాధపడకూడదని ఈ శిబిరం నిర్వహించడం చాలా అభినందనీయమని, మొదటినుండే సానా కుటుంబ సభ్యులు గ్రామానికి ఎన్నో వెలకట్టలేని సేవలు చేశారని, వారి సేవలు మరువలేనివని, సదాశయ ఫౌండేషన్ నేత్ర అవయవ శరీర దానా లపై అవగాహన కల్పించడం చాలా గొప్ప కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ బ్రతికుండగా నేత్రాలు కాపాడుకొని మరణానంతరం నేత్రదానం చేసి ఇక్కడి నుండి నలుగురికి చూపునివ్వడం కన్నా గొప్ప పని ఏమీ లేదని కొనియాడారు. అనంతరం సానా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామస్తులను తామే ఉచితంగా బస్సు ఏర్పాటు చేసి తీసుకొని వెళ్లి కరీంనగర్లో వారికి సర్జరీ చేయించి మళ్లీ తీసుకొని వచ్చి ఈ గ్రామంలోని వారి ఇంటి వద్ద దిగబెడదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశివ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి, ఉత్తమ ఉపాధ్యాయ రాజిరెడ్డి, సానా జయాకర్, సానా మారుతి, సింహాచలం జగన్, ముదిగంటి రమణారెడ్డి, మహిపాల్ రెడ్డి, భూసారపు రమేష్, కలువల గంగాధర్, టెక్నీషియన్ ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 2025 నూతన క్యాలెండర్ ను శు క్రవారం ఆవిష్కరించారు. టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ కమ్మగౌని చౌదరిగౌడ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోల నరసయ్య గౌడ్, రానాపూర్ కాంగ్రెస్ నాయకుడు బాలసాని కుమార్ గౌడ్ అంజి గౌడ్ కాదాసి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 10 :** ఎల్లారెడ్డిపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుమాలలోని ఏకలవ్య గురుకుల జూనియర్ కళాశాల, హాస్టల్ విద్యార్థులకు ఎల్లారెడ్డి పేట ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. హాస్టల్ లోని 133 మంది విద్యార్థులను వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమయిన మందులను పంపిణీ చేశారు.విద్యార్థులకు రక్త పరీక్షల కొరకు 18 మంది నీ ఎల్లారెడ్డిపేట కు పంపించారు.ఈ కార్యక్రమములో మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుమ్, హెల్త్ అసిస్టెంట్ బాబు, ఏ ఎన్ ఎం లు కమల, భూలక్ష్మి, శ్యామల, శారద, సుమలత లు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ ఆచారాలు, సంప్రదాయాలకు నిదర్శనం



**-అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి**

**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 10 :** సంక్రాంతి పండుగ ఆచారాలు, సంప్రదాయాలకు నిదర్శనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్యాల ఎక్స్ రోడ్డులోని అల్ఫోర్స్ పాఠశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాలకు ఆయన హాజరై శ్రీ గోదాదేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లెశోభను తలపిస్తుందని, ఈ పండుగ ద్వారా సకల శుభాలు జరుగుతాయని, సంక్రాంతి పండుగకు దేశంలో విశిష్టత ఉందని, భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటు న్నారు. భోగి పండుగతో ప్రారంభమై, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగను జరుపుకుంటారన్నారు. భోగభాగ్యాలు కల్గడానికి భోగి పండుగను, సకల శు భాలు పొందడానికి సంక్రాంతిని, సౌభాగ్యం కల్గడానికి కనుమ పండుగను జరుపుకుంటారన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు చూపరు లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ఘనంగా ముక్కోటి ఏకాదశి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 10 :** ఎల్లారెడ్డిపేట మండలం లో ముక్కోటి ఏకాదశి కన్నుల పండుగగా జరిగింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంతో పాటు సత్సంగ సదనములో నారాయణపురం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భం గా ఆలయ అర్చకులు బిట్కూరి నవీన్ చారి, సత్సంగ సదనములో సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, శ్రీ వేణుగోపాల చారి గీత మందిరంలో ఆలయ అర్చకులు రఘురాం శర్మ ఆధ్వర్యంలో భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముక్కోటి దేవతలందరూ విష్ణుమూర్తిని దర్శించుకున్నారని బోధించారు.అందుకనే ఈ రోజుకి ముక్కోటి ఏకాదశి అన్న పేరు వచ్చిం దట. ఇక ఈనాడే మధుకైటభులనే రాక్షసులకి శాపవిమోచనం కలిగించి, వారికి తన వైకుంఠ ద్వారం వద్ద దర్శనాన్ని అనుగ్రహించాడు విష్ణుభగ వానుడు. తమలాగే ఈరోజున ఎవరైతే వైకుంఠ ద్వారాన్ని పోలిన ఉత్తర ద్వారాన్ని నిర్మించి స్వామిని దర్శించు కుంటారో, వారికి మోక్షాన్ని ప్రసాదిం చమని వేడుకున్నారట వారిరువురూ. అప్పటినుంచీ ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకునే ఆచారం మొద లైంది. ఈ ఏకాదశినాడే వైకుంఠంలోని విష్ణుమూర్తివారి అంతరంగిక ద్వారాలు తెరుచుకున్నాయి కాబట్టి దీనికి 'వైకుంఠ ఏకాదశి' అన్న పేరూ స్థిరపడిందన్నారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికి అన్ని శుభాలే జరుగుతాయన్నారు.ఉత్తరం ద్వారా దర్శనాన్ని ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ ఆలయాలను కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల భక్తులు దర్శనం చేసుకున్నారు. వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణ భక్తులు సనుగుల ఈశ్వర్, పోతూ ఆంజనేయులు గోదా గోష్టి భజన మహిళా భక్తుల ఆధ్వర్యంలో భక్తి పాటలు భజనలు గావించారు.ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తకోటికి ఆలయ అర్చకులు పులిహోరా తీర్థప్రసాదాలు వితరణ చేశారు.